RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

Published at Karimnagar circulated in : Telangana సంపుటి : 04 సంచిక : 42 ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ సోమవారం 12-01-2026 పేజీలు -8 వెల: రూ. 05.00

### ప్రపంచమంతా అనిశ్చితి ఉన్నా

## భారత్‌లో మాత్రం స్థిరత్వం

### ప్రపంచంలోనే మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది



- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు
- ప్రస్తుత డేటా ప్రకారం భారత ప్రగతిపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు
- ద్రవ్యోల్బణం సైతం అదుపులోనే ఉంది
- వైబ్రెంట్ గుజరాత్' ప్రాంతీయ సదస్సులో ప్రధాని మోడీ

**గాంధీనగర్ :--జనవరి 11అక్షర వేదం**

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న సమయంలోనూ భారత్ రాజకీయ స్థిరత్వం, సుస్థిరతతో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం గుజరాత్‌లోని కచ్‌లో ఏర్పాటు చేసిన 'వైబ్రెంట్ గుజరాత్' ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోందన్నారు.

-మిగతా 2 లో



### ప్రపంచానికి మేడారం జాతరను


## పరిచయం చేస్తాం

- జాతర కోసం రూ.251 కోట్లు వెచ్చిస్తున్నాం
- 15 కల్లా జాతర పనులు పూర్తి
- మేడారాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు
- 18న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

**ములుగు -జనవరి 11అక్షర వేదం**

సమ్మక్క-సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు, ఆత్మగౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారులను దర్శించుకున్నారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

-మిగతా 2 లో



### ఇండియాపై

## ఉగ్ర కుట్ర.

- వేలమంది మావన బాంబర్లు సిద్ధం..
- మసూద్ అజార్ ఆడియో లీక్

**న్యూఢిల్లీ**

ఇండియాపై దాడి చేసేందుకు ఒకరిద్దరు కాదు.. వందలు కాదు.. వేల మంది మానవబాంబర్లు సిద్ధంగా ఉన్నారని పాకిస్తాన్ లోని ప్రమాదకర తీవ్రవాది మసూద్ అజార్ అన్నాడు. ఈ అంశంపై మసూద్ మాట్లాడిన మాటలకు సంబంధించిన ఆడియో రికార్డింగ్ ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఆడియోలో మసూద్ ఇండియాపై దాడికి సంబంధించిన అంశాల్ని పంచుకున్నాడు.ఆత్మాహుతి దాడులు చేసేందుకు ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. వంద మంది కాదు.. వెయ్యి మంది కూడా కాదు.. ఎంత మంది సిద్ధంగా ఉన్నారో చెబితే ప్రపంచ మీడియా హడలిపోతుంది" అని ఆ ఆడియోలో మసూద్ మాట్లాడాడు. తమ లక్ష్యం కోసం ఆత్మ బలిదానం చేయడానికి ఇప్పటికే ఎంతోమంది సిద్ధంగా ఉన్నట్లు మసూద్ తెలిపాడు. వారంతా దండేత్తేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించాడు. అయితే, ఈ ఆడియో ఎప్పటిది అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఇది పాత ఆడియోనా.. లేక తాజాగా విడుదలైందా అనేది తేలాల్సి ఉంది. ఎందుకంటే మసూద్ అజార్ 2019 నుంచి బయట కనిపించింది లేదు. అతడు ఎక్కడున్నాడు అనే విషయంలో కూడా స్పష్టత లేదు.

-మిగతా2 లో

## ఇప్పుడే వద్దు

### లేనిపోని తలనొప్పులు తెచ్చుకోవద్దు



- జూన్ తర్వాతే ఆలోచిద్దాం
- కార్పొరేషన్ పదవులపై సీఎం నిర్ణయం
- కష్టపడి పనిచేసే వారి జాబితానివ్వాలంటూ మంత్రులకు సూచన

**హైదరాబాద్ -జనవరి 11అక్షర వేదం**

అధికార కాంగ్రెస్‌లో నేతలను ఊరిస్తూ ఊరిస్తూ వచ్చిన కార్పొరేషన్ పదవుల జాతర.. మళ్లీ వెనక్కిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. దీంతో క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతో అంటూ ఇప్పటిదాకా వేచి చూసిన ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. కార్పొరేషన్ పదవులు, ఇతర నామినేటెడ్ పోస్టులను ఇప్పుడే భర్తీ చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు జిల్లాకు ఒకరికో ఇద్దరికో ఈ పదవులనిచ్చి.. మిగతా వారిని ఎందుకు దూరం చేసుకోవాలంటూ ఆయన తన మంత్రివర్గ సహచరులతో అన్నట్టు సమాచారం. 'అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల్లో జిల్లాల్లోని నేతలందరూ కలిసికట్టుగా పనిచేసి, పార్టీని విజయతీరాలకు చేర్చారు. ఈ ఐక్యతే మనకు బలం. ఇప్పుడు కార్పొరేషన్ పదవుల

-మిగతా 2 లో

## సిరియాపై విరుచుకుపడిన అమెరికా

- ఐఎస్ఐస్ ఉగ్రవాదులు లక్ష్యంగా దాడులు



**డెమాస్కస్**

ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐస్‌ను లక్ష్యంగా చేసుకొని అమెరికా దళాలు సిరియాపై పెద్ద ఎత్తున విరుచుకుపడ్డాయి. అమెరికా సిబ్బందిపై ఐఎస్ జరిపిన దాడికి ప్రతీకారంగా గత నెలలోనే అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ సేనలు ఆపరేషన్ ప్రారంభించాయి. దీనికి కొనసాగింపుగా సిరియా వ్యాప్తంగా శనివారం దాడులు జరిగాయని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఈ దాడుల కారణంగా ప్రాణనష్టం జరిగిందీ లేనిదీ ఆ ప్రకటనలో వివరించలేదు. మరిన్ని వివరాలు అందజేసేందుకు పెంటగాన్ నిరాకరించింది. కాగా ఈ ఆపరేషన్‌లో 35కు పైగా లక్ష్యాలపై దాడి చేసి 90 ఆయుధాలు, పేలుడు పదార్థాలు, బులెట్లు వంటి యుద్ధ సామగ్రిని ప్రయోగించామని ఓ అధికారి సీబీఎస్ న్యూస్‌కు తెలియజేశారు. ఈ దాడిలో ఎఫ్-15ఈ, ఏ-10, ఏసీ-130జే, ఎంక్యూ-9, జోర్డాన్‌కు చెందిన ఎఫ్-16 సహా 20 యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. 'మేము దేనినీ మరచి పోము.

-మిగతా 2 లో

### ఎస్ఎల్‌బీసీపై ఎలా

## ముందు కెళ్దాం


- మాగ్నటిక్ సర్వేపై అధికారుల మల్లగుల్లాలు
- దారి మళ్లిస్తేనే పనులు పూర్తవుతాయనే వాదన తెరపైకి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షలోనూ తర్జనభర్జన
- ఎలాగైనా పనులు ప్రారంభించాలని సర్కార్ నిర్ణయం




**హైదరాబాద్ -జనవరి 11అక్షర వేదం**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) పనుల పున:ప్రారంభంపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. భూమి లోపల జరిగిన మార్పుల కారణంగా సొరంగమార్గంలో ఇన్‌లెట్ 14వ కిలోమీటర్ వద్ద షియర్ జోన్(లూస్ సాయిల్) వల్ల ప్రమాదం జరిగి 2.5 కిలోమీటర్ల మేరకు పైకప్పు కుప్పకూలింది. 2025 ఫిబ్రవరి 22న జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో

-మిగతా 2 లో



## నేడు పిఎస్ఎల్వి-సి 62 ప్రయోగం

- మొదలైన కౌంట్‌డౌన్
- మరికొన్ని గంటల్లో నిప్పులు చిమ్ముతూ నింగిలోకి
- ఉదయం 10.17 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగం

**న్యూఢిల్లీ -జనవరి 11అక్షర వేదం**

పీఎస్ఎల్వీ సీ-62 రాకెట్ మరికొన్ని గంటల్లో నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లనుంరది. శ్రీహరికోట లోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి సోమవారం ఉదయం 10.17 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించనుంది. ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు అంటే ఆదివారం ఉదయం 10.17 గంటలకు కౌంట్‌డౌన్ కూడా మొదలైందిఈ రాకెట్ ద్వారా ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నారు.

-మిగతా 2 లో

### ప్రతి పేదవాడికి

## ఇందిరమ్మ ఇల్లు

### రాజకీయాలకతీతంగా అందరికీ ఇండ్లు

- రామగుండంలో 800 మెగా వాట్ల ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- సింగరేణిని కాపాడేందుకు ప్రణాళికలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గోదావరిఖనిలో మంత్రులు పొంగులేటి,
- శ్రీధర్‌బాబు, అడ్లూరి, సురేఖతో కలిసి రూ.175.92కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గోదావరిఖని -జనవరి 11అక్షర వేదం**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేస్తామని, రాజకీయాలకతీతంగా అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి రూ. 175.92 కోట్లతో అభివృద్ధి పనులకు

-మిగతా 2 లో

### సచివాలయంలోనే

## సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా

- మంత్రులకు తెలియకుండానే జీవోలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ -జనవరి 11అక్షర వేదం**

రాష్ట్రంలో థియేటర్ల కంటే సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఉందా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. "టికెట్ ధరలు పెంచుతూ జీవో బయటికి వస్తుంది. ఆ శాఖకు బాధ్యత

-మిగతా 2 లో

ప్రపంచమంతా అనిశ్చితి ఉన్నా

# భారత్‌లో మాత్రం స్థిరత్వం

మొదటి తరువాయి



ప్రస్తుత డేటా ప్రకారం భారత ప్రగతిపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు పెరిగాయని, ప్రపంచంలోనే మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని ఆయన పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం సైతం అదుపులోనే ఉందని గొప్పలు చెప్పారు. ప్రస్తుత సమయంలో మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న కార్మిక శక్తి అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**సోమనాథ్ శౌర్యయాత్రలో..**

గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ స్థానిక సోమనాథ్ ఆలయంలో శౌర్యయాత్రలో కూడా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వారుని అనుసరిస్తూ 108 గుర్రాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మోడీ మాట్లాడుతూ సోమనాథ్ ఆలయ ధ్వజం మరో వెయ్యేళ్లు రెపరెపలాడుతూనేవుంటుందని తెలిపారు.

# ఇండియాపై ఉగ్ర కుట్ర.

మొదటి తరువాయి



కాగా, మసూద్ అంతర్జాతీయ ఉగ్రవాది. అతడు 2001లో ఇండియాలోని పార్లమెంటుపై జరిగిన దాడికి, అలాగే 2008 ముంబై దాడులకు సూత్రధారి. జైషే మహ్మద్ సంస్థను నడిపిస్తున్నాడు. ఇటీవల జరిగిన పలు దాడులతో కూడా అతడికి సంబంధం ఉందని ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు.

# సిరియాపై విరుచుకుపడిన అమెరికా

మొదటి తరువాయి



ఎన్నడూ పశ్చాత్తాపపడం' అని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్ సేథ్ చెప్పారు. గత నెల 13వ తేదీన సిరియాలోని పామిరా నగరంలో ఇద్దరు అమెరికా సైనికులను, ఓ పౌరుడిని ఐఎస్ ఉగ్రవాదులు హతమార్చారని, దానిని ప్రతీకారంగానే ఈ దాడులు చేస్తున్నామని సెంట్‌కామ్ చెబుతోంది. ప్రస్తుతం సిరియాలో వెయ్యి మంది అమెరికా సైనికులు మకాం వేశారు. 'మా సందేశం స్పష్టంగా ఉంది. మా యుద్ధ వీరులకు మీరు నష్టం కలిగిస్తే ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మిమ్మల్ని హతమారుస్తాం. తప్పించుకోవాలని ఎంతగా ప్రయత్నించినా ఫలితం ఉండదు' అని సెంట్‌కామ్ తన ప్రకటనలో ఉగ్రవాదులను హెచ్చరించింది. కాగా సిరియాలోని గ్రామీణ ప్రాంతాలలో వేర్వేరు చోట్ల అనేక పేలుళ్లు సంభవించాయని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో ద్వారా తెలుస్తోంది. భాగస్వామ్య దేశాల దళాలతో కలిసి దాడులు చేశామని సెంట్‌కామ్ తెలిపింది. అయితే ఏయే దేశాల దళాలు దాడిలో భాగస్వాములయ్యాయో వెల్లడించలేదు. దాడిలో తమ దళాలు కూడా పాల్గొన్నాయని ఆ తర్వాత జోర్డాన్ సైన్యం ప్రకటించింది. ఐఎస్ ఉగ్రవాదులపై గత నెల 19న ప్రారంభించిన ఆపరేషన్‌కు అమెరికా 'హాకీ స్ట్రైక్' అని పేరు పెట్టింది. ఆ రోజు సెంట్రల్ సిరియాలోని 70 లక్ష్యాలపై దాడి జరిగింది. అక్కడ ఐఎస్ మౌలిక సదుపాయాలు, ఆయుధాలు ఉన్నాయని అమెరికా అనుమానం. డిసెంబర్ 30న జరిపిన మరో దాడిలో పాతిక మంది ఐసిస్ ఉగ్రవాదులను పట్టుకోవడమో లేదా మట్టుపెట్టడమో చేశామని అమెరికా తెలిపింది.

## సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా

మొదటి తరువాయి

వహించాల్సిన సినిమాటోగ్రఫీ మంత్రి మాత్రం ఇందులో నా ప్రమేయం లేదని అంటారు. నా దగ్గరికి ఫైల్ రాలేదు అని నిస్సహాయంగా చేతులెత్తేస్తారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది.. జీవో ఇచ్చేది ఇంకొకరు.. క్యాబినెట్ మంత్రికి తెలియకుండా ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం జరిగిపోతుంటే.. అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుపుతున్నది సర్కారా? లేక సర్కస్ కంపెనీనా?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. టికెట్ల పెంపు విషయంలో హైకోర్టు మొట్టి కాయలు వేసినా ప్రభుత్వ తీరు మారలేదని విమర్శించారు. నేను ఈ సీట్లో ఉన్నంత కాలం సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని చెప్పిన సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సినిమా రంగాన్ని పరిశ్రమగా కాకుండా, రాజకీయ కక్షలు తీర్చుకునే అడ్డాగా మార్చుతున్నారని విమర్శించారు.

# ఇప్పుడే వద్దు

మొదటి తరువాయి



పేరిట కొంతమందికే పదవులనిచ్చి, మిగతా వారిని నిరుత్సాహపరచటం సరికాదు. ఇలా చేసే ఇప్పటిదాకా ఉన్న ఐక్యత దెబ్బతింటుంది. ఇది మున్సిపల్ ఎన్నికల్లో నష్టాన్ని చేకూరుస్తుంది. అంతిమంగా పార్టీకి ఇబ్బందిని తెచ్చి పెడుతుంది. అందువల్ల ఇప్పుడప్పుడే వాటి జోలికెళ్లొద్దు. ఆ మేరకు మీరు కూడా జిల్లా నేతలను మానసికంగా సిద్ధం చేయండొ' అంటూ సీఎరొ మంత్రులతో వ్యాఖ్యానించినట్టు అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే అంకితభావంతో, కష్టపడి పనిచేసే వారి జాబితాను జిల్లాల వారీగా తనకు పంపాలంటూ ముఖ్యమంత్రొ అమాత్యులకు సూచించారు. మినిష్టర్ల ప్రాధాన్యతలపై కూడా ఆయన ఇటీవల ఆరా తీసిసినట్టు సమాచారం. 'మీ దృష్టిలో ఉన్నవారు, ఎన్నో ఏండ్లుగా కష్టపడి, పార్టీకి సేవలందిస్తున్న వారి లిస్టును పంపండొ' అని ఆయన కోరారు. ఈ జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు ప్రాధాన్యతనివ్వాలంటూ ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఒక డీసీసీ అధ్యక్షుడి పేరును ఈ సందర్భంగా ఒక మంత్రి.. సీఎంకు పంపినట్టు తెలిసింది. తమ జిల్లాలో పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా.. సీట్లన్నీ ఎస్టీలకు రిజర్వ్ అయి ఉన్నాయొకాబట్టి బీసీ అయిన డీసీసీ అధ్యక్షుడికి కార్పొరేషన్ పదవిని కట్టబెడితే సామాజిక సమతూల్యత పాటించినట్టు అవుతుంది, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అతడు రెట్టించిన ఉత్సాహంతో పని చేయటానికి అవకాశం ఉంటుందంటూ సదరు మంత్రొముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఇలంటి అంశాలన్నింటిపై సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు జరుపుతున్నారు.

**జూన్ తర్వాతే**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయ్యాయి. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదన, అనంతరం కేంద్ర ప్రభుత్వ జనగణన, ఆ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలొ ఇలా ఒకదాని తర్వాత ఒకటి వరసగా రాబోతున్నాయి. జూన్ నాటికి గానీ ఇవన్నీ పూర్తయే అవకాశాల్లేవు. అప్పటికి రేవంత్ సర్కార్ రెండున్నరేండ్లు పూర్తి చేసుకుంటుంది. అందువల్ల జూన్ తర్వాతే కార్పొరేషన్ పదవుల భర్తీ చేపడితే బాగుంటుందని సీఎం నిర్ణయించారు. 'తమ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేండ్లు పూర్తయిన సందర్భంగా సీనియర్లు, అంకితభావమున్న నేతలకు కార్పొరేషన్ పదవులొ' అని చెప్పుకోవటానికి వీలుగా ఆయన రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

# ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం

మొదటి తరువాయి



జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రూ.251 కోట్లు ఖర్చు చేస్తున్నదని, ఇందులో జాతర నిర్వహణ కోసం రూ.150 కోట్లు, శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను రూ.101కోట్లు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే జాతర పనులు 85శాతం పూర్తి అయ్యాయని అన్నారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి అవుతాయని తెలిపారు. పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే క్యాబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్టు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఆదివారం ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ జాతర సమయంలో తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు**

మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్‌బాబు ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. ప్రాకారం మరియు క్యూలైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఈఈ మంత్రికి వివరించారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. పరిశుభ్రత విషయంలో కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని మంత్రి ఆదేశించారు.

# ఎస్ఎల్‌బీసీపై ఎలా ముందు కెళ్దాం

మొదటి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ఉపయోగించి హెలీబోర్న్ సాంకేతికతో మాగటిక్ సర్వేను చేసింది. నెల రోజుల్లో పూర్తవుతుందని చెప్పిన ఈ సర్వేను మూడు నెలలు ఆలస్యంగా డిసెంబర్‌లో ఎన్‌జీఆర్ఐ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. అయితే సర్వేలో వారు ప్రస్తావించిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అనుమానాలపై అధికారులు ఇంకా ఓ కొలిక్కి రాలేక పోతున్నారు. పై కప్పు కూలిన ప్రాంతంలో భూ ఉపరితలంలో భూమి పలకలు ఇంకా సంక్లిష్టంగా ఉన్నాయనీ, క్వార్ట్జ్, గ్రానైట్ రకాలకు చెందిన రెండు పలకలు భూమి ఉపరితలం నుంచి భూ గర్భంలోకి ఏటవాలుగా ఉందని సర్వేలో తేలింది. అలాగే ఆ ప్రాంతమంతా నీటి ప్రవాహాలు ఉండటంతో నీరు ఆగకుండా ఊరుతోందని సర్వేలో వెల్లడైంది. ఎక్కడైతే ప్రమాదం జరిగిందో ఆ ప్రాంతం గుండా తిరిగి నిర్మాణం చేపట్టడం సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు. ఇన్‌లెట్ 14వ కిలోమీటర్ నుంచి వెనకకు నాలుగు కిలోమీటర్ల నుంచి సొరంగాన్ని దారి మళ్లిస్తే ప్రయోజనం ఉంటుందని వారంటున్నారు. అయితే ఆ ప్రక్రియ ఇప్పట్లో తేలదని సర్కార్ ఆందోళన చెందుతోంది. సొరంగం దారి మళ్లింపు అనేది అనేక అనుమతులు, ఇతర సవాళ్లతో కూడుకున్న నేపథ్యంలో పాత మార్గంలోనే ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఎస్ఎల్‌బీసీ సొరంగం మొత్తం 43.931 కి.మీ. కాగా ఇన్‌లెట్ వైపు 13.936 కి.మీ. పూర్తయ్యింది. ఔట్‌లెట్ వైపు 20.435 కి.మీ. తవ్వారు. ఇంకా 9.533 కి.మీ. పూర్తిచేయాల్సి ఉంది.

**ఏమిటీ సర్వే?**

హెలికాప్టర్ మాగటిక్ సర్వే అనేది భూ భౌతిక పరిశోధనలో ఉపయోగించే అధునిక పద్ధతి. హెలికాప్టర్‌పై మాగ్నోమీటర్ అనే సెన్సర్‌ను అమర్చి భూమి లోపల జరిగే మార్పులను కొలుస్తారు. ఖనిజాలు, చమురు, గ్యాస్, భూగర్భ నిర్మాణాలను మ్యాపింగ్ చేస్తారు. తెలగాణ, జార్ఖండ్, చత్తీస్‌గడ్, రాజస్తాన్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఈ సర్వేలు జరిగాయి. గ్లోబల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), ఆటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ (ఏఎండీ), ఆయిల్ అండ్ నేచర్ గ్యాస్ కంపెనీ(ఓఎన్‌జీసీ), (ఎంఈసీఎల్) వంటి సంస్థలు తరుచుగా ఖనిజాలను అన్వేషించేందుకు ఈ సర్వేలను నిర్వహిస్తాయి. సర్వే ద్వారా భూగర్భంలో 800 మీటర్ల నుంచి 1,000 మీటర్ల లోతు వరకు నిర్మాణ సంబంధమైన మార్పులను గుర్తిస్తారు. పియర్ జోన్స్, నీటి మార్గాలు, రాక్ అస్థిరతలను గుర్తిస్తారు.

# నేడు పిఎస్ఎల్‌వి-సి 62 ప్రయోగం

మొదటి తరువాయి

న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ రూపొందించిన తొమ్మిదో పూర్తిస్థాయి వాణిజ్య ఉపగ్రహమిది. ప్రయోగం నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్, శాస్త్రవేత్తలు శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి ముక్కంటి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయాల్లోనూ పూజలు చేశారు. రాకెట్, ఉపగ్రహ నమూనాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేయించారు. అనంతరం ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తిరుమలలో మీడియాతో మాట్లాడారు. పీఎస్ఎల్‌వీ సీ-62 రాకెట్ ద్వారా ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నామని చెప్పారు. దేశ రక్షణ రంగానికి ఇది అత్యంత కీలకమని, ఇది 2026లో ఇస్రో చేపడుతున్న తొలి ప్రయోగమని అన్నారు. పీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగాల్లో ఇది 64వదని నారాయణన్ తెలిపారు. ఈ మిషన్ ద్వారా మొత్తం 8 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నామని చెప్పారు. ఇప్పటివరకు మొత్తం 442 విదేశీ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించిందని వెల్లడించారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

మొదటి తరువాయి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. రామగుండం నగరంలో వివిధ డివిజన్‌లలో రూ.80 కోట్ల 52 లక్షలు, టీయూఎఫ్ఐడీ ద్వారా రూ.88 కోట్ల 90 లక్షలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా చేపట్టనున్న రూ.6.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. పేదల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే రూ.22 వేలా 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదన్నారు. 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హయాంలో తేలేదని విమర్శించారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణశ్రీ, డి.వేణు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి; జనవరి 11,**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.

మొదటి బహుమతి 10,000 నగదు -- ఆనంత లక్ష్మీ, ప్రసన్న
రెండవ బహుమతి 6,000 నగదు -- సంధ్య, సరిత
మూడవ బహుమతి 3,000 నగదు -- జి. లక్ష్మీ, నిహారిక

ఈ బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా విజేతలు అందుకున్నారు. అలాగే 10 మందికి ?1,000/- కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ఖజ సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం కల్పించిన నాయకులకు, నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు

# రామగుండంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన డిప్యూటీ సీఎం





**-కోల్ బెల్ట్ లో పర్యటించిన రాష్ట్ర మంత్రులు**
**-1055 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ.**
**-53 మంది ట్రాన్స్ జెండర్స్‌కు పట్టాల అందజేత**
**-రూ.175.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి11**
రామగుండం నియోజకవర్గంలో ఆదివారం 175.47 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధ్యక్షతన గోదావరిఖని జూనియర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ. 80.52 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదేవిధంగా రూ. 88.90 కోట్లతో వివిధ ఏరియాలలో తాగునీటి పైపులైన్ నిర్మాణం పనులను చేపట్టనున్నారు. 6.5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలతో ప్రారంభించారు. అలాగే 479 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర మంత్రుల చేతులమీదుగా అందజేశారు. 576మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాలను పంపించేశారు. గోదావరిఖనిలో జరిగిన భారీ బహిరంగ సభ వేదిక పై రాష్ట్రంలోనే మొదటిసారిగా రామగుండం నియోజకవర్గం లోని 53 మంది ట్రాన్స్ జెండర్స్‌కు ఇళ్ల స్థలాల పట్టాలను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర మినిమం వేజ్ చైర్మన్ జనప్రసాద్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు వేణు, అరుణశ్రీ, సింగరేణి జిఎం లలిత్ కుమార్ సీనియర్ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి: రాజారెడ్డి

**- సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: సిఐటియు**






**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి11**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, ఆర్జీవన్ బ్రాంచ్ 9వ మహాసభలు వోడ్నాల రాజమల్లు నగర్, జి సదయ్య ప్రాంగణం, శ్రామిక భవన్ సిఐటియు ఆఫీసులో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు హాజరయ్యారు. అమరవీరుల జెండా ఆవిష్కరణతో మొదలైన మహాసభలు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించకుండా ఈ వేలం ద్వారా బ్లాకులను అమ్మేస్తున్న పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వ చర్యలకు కాంగ్రెస్ సమర్థిస్తుందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకుల ను కాపాడుకోవడానికి కొత్త లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాల సర్వీస్ కు ముందు మెడికల్ బోర్డు కు పెట్టుకోమని చెప్పి రిటైర్మెంట్ కు దగ్గరికి వస్తున్నా ఇప్పటివరకు బోర్డుకు పిలవకపోవడం వలన అబ్సెంటిజం పెరుగుతుందని, గుర్తింపు సంఘం 150 మస్టర్లు చేయని వారికి ఇంక్రిమెంట్ల కటింగ్, డిస్మిస్లు చేయడాన్ని ఆపామని చెప్పినా ఇప్పటివరకు దానిపై సర్క్యులర్ ఇవ్వకపోవడం వలన ఇంక్రిమెంట్ కటింగ్, డిస్మిస్ లెటర్లు వస్తున్నాయని ఎన్నికలకు వెళ్లిన సిబ్బందికి ఓడి మస్టరు ఇవ్వక నష్టపోయారని మళ్ళీ మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నందున ఇప్పటికైనా యాజమాన్యం ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, తోట నరహరిరావు, ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఆసరి మహేష్, దాసరి సురేష్, పుప్పాల శ్రీనివాసరావు, పెద్దపల్లి శశికిరణ్, అనబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, జంగాపల్లి మల్లేష్, ఈద వెంకటేశ్వర్లు, పెనుమల్ల శ్రీనివాస్, 80 మంది బ్రాంచ్లోని సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్.**
**ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి; జనవరి 11,**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పిర్జాదిగూడ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నేతృత్వంలో ఆదివారం విష్ణుపురి కాలనిలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మహిళల ముగ్గులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్, భూక్యా సుమన్ నాయక్,సింగిరెడ్డి పద్మారెడ్డి, బండి శ్రీ రాములు గౌడ్, కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం వైపు యాదవులు అడుగులు వేయాలి

**-యాదవ జేపీసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ పిలుపు**



**హైదరాబాద్, జనవరి 11 (అక్షర వేదం) :**
యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం హబ్సిగూడలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో యాదవ విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ ఆశయ సాధన కోసం యాదవులు కృషి చేయాలన్నారు. బీపీ మండల్ ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్తే బీసీల రాజ్యాధికారం వస్తుందన్నారు. యాదవ సర్పంచుల విజన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, యాదవ జేఏసీ ఉపాధ్యక్షుడు అల్లాడి శరత్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్, మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, పలువురు యాదవ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడారై మహోత్సవం సందర్భంగా స్వామివారి పాయస పాత్ర ప్రసాదం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న పరిసర ప్రాంత ప్రజలు**
**- మొక్కులు తీర్చుకున్న భక్తులు**





**అక్షర వేదం/రాయికల్ జనవరి 11:**
రాయికల్ మండలంలో ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఈరోజు కుడారై మహోత్సవం లో భాగంగా పండితులు రామకృష్ణ మాచా ర్యులు, వెంకటరమణాచార్యులు వెంకటకృష్ణచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు.. కొత్త పాత్రలలో పాయసమును ఉంచి స్వామివారికి నైవేద్యమును సమర్పించారు. పండితులు మాట్లాడుతూ గ్రామంలో మన ఆలయంలో నిర్వహించుకోవడం చాలా విశేషం ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి భక్తులందరూ పరిసర గ్రామాల భక్తులు అందరూ కూడా పాల్గొని అట్టిపాయసాన్ని ప్రసాదంగా స్వీకరించి అందరూ ఆ గోదార రంగనాథుల కృపకు అనుగ్రహులు అయ్యారు అని అన్నారు అనంతరం భక్తులందరికీ పాయసం పాత్రలు అందజేశారు.. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తుల హాజరైనారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, రఘునాథ ఆచార్యులు, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, నాయకులు సాయ గౌడ్, గంగారెడ్డి, సామల వేణు, కొల్లూరు వేణు, అనుపురం లింబాద్రిగౌడ్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ భూ రం సంజీవ్ ను సన్మానించిన వ డ్డెర సంఘ సభ్యులు




**అక్షర వేదం/కోరుట్ల జనవరి 11:** మండలంలోని గోదురు గ్రామంలో వడ్డెర సంఘ సభ్యులు సీనియర్ జ ర్నలిస్ట్ డాక్టర్ భూరం సంజీవ్ ను సన్మానించారు. ఆదివారం స్వాతం త్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవంలో భాగంగా వ డ్డరి కాలనీలో ఉన్న వడ్డే ఓబన్న వి గ్రహం వద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అట్టి కా ర్యక్రమంలో నూతనంగా డాక్టరేట్ అవార్డు అందుకున్న సీనియర్ జ ర్నలిస్ట్ బూరం సంజీవ్ ను సన్మా నించారు.బురం సంజీవ్ మాట్లా డుతూ కర్నూలు జిల్లా రేనాటి ప్రాం తంలో 1807 జనవరి 11న సంచా ర జాతికి చెందిన వడ్డెర కులంలో ఓబన్న జన్మించారని, శిస్తులు వ సూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మ ధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయ న్నారు.నొస్సం పాలెగాడు ఉయ్యా లవాడ నరసింహారెడ్డి చేసిన సా యుధ పోరాటం ఇందులో ముఖ్య మైందన్నారు. ఈ పోరాటంలో సై న్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వ డ్డెర్లు, బోయలు మరియు చెంచుల తో కూడిన సంచార తెగల సైన్యా న్ని పదివేలమందితో ఏర్పాటు చే సుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితం గా పోరాడిన మహెూన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. ప్రతి సంవ త్సరం వడ్డే ఓబన్న జయంతి ఉత్స వాలు ఘనంగా జరపాలని అన్నా రు ఈ సందర్భంగా నన్ను సన్మానిం చిన వడ్డెర సంఘ సభ్యులకు గ్రా మ ప్రజలకు సర్పంచ్ ఉప సర్పంచ్ కు అందరికీ పేరుపేరునా ధన్యవా దాలు తెలిపారు.కార్యక్రమంలో గ్రా మ ప్రజలు వడ్డెర సంఘ సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్లు కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నా రు.

## దేవేందర్ నగర్ కాలనీ ఎన్నిక చెల్లదు

**కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి; బోడుప్పల్, జనవరి 11,** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ దేవేందర్ నగర్ పరిధిలో ఒక వర్గం తన ఇష్టానుసారం కాలనీ ప్రధాన కార్యదర్శికి ఎలాంటి సమాచారం లేకుండా కాలనీ ఎన్నికలకు వెళ్ళడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈ ఎన్నిక చెల్లదని దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ స్పష్టం చేశారు.బోడుప్పల్ సర్కిల్ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం వంటి లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు ప్రజల ప్రజ్ఞాపరమైన ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారుతాయని, అందుకే ఈ ఎన్నికలు చట్టబద్ధం కాదని ఆయన తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జమ్ము రమేష్

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్.**




**అక్షర వేదం/నల్గొండ/శాలిగౌరారం; జనవరి 11,** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుని రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి,నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల నాయకులు అయితగోని గణేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు గణ సన్మానం



**అక్షర వేదం/రాయికల్ జనవరి 11:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఆర్యా వైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉపసర్పంచ్ సాయి రెడ్డి లకు సన్మానించారు సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సాయిరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం కి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిప్పరి గంగాధర్, పెద్దలు చౌడరపు కిరణ్, చూడరపు శ్రీధర్, రాజు, గంగాధర్ సంఘం సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని చేనేత కార్మికుడు ఆత్మహత్య



**బచ్చన్నపేట,జనవరి 11(అక్షర వేదం)** ఉరి వేసుకుని ఓ చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన చిట్టిమల్ల లావణ్య అక్కడ చేనేత ఉపాది లేక పిల్లలతో బచ్చన్నపేటకు వచ్చి కుటుంబాన్ని వెల్లదీస్తుంది. ఆరు నెలల క్రితం తన భర్త చిట్టిమల్ల శివకృష్ణ (43) తనతో గొడవ పడడంతో ఇక్కడకు వచ్చానని వెల్లడించింది. నా భర్త అప్పుడప్పుడు ఇక్కడకు వస్తుండే వాడని తెలిపింది. ఇక్కడ కూడ ఉపాది లేక ఇబ్బందులు పడేదని తరచూ నాతో చెప్తూ బాధపడే వాడని ఆమె తెలిపింది. ఏమైందో ఏమో కానీ ఆదివారం తెల్లవారు జామున తాము ఆద్దెకు ఉంటున్న ఇంటి ఆవరణలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టు పక్కల వాల్లకుసమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చూసే సరికే ప్రాణం పోయి ఉంది. చేనేత వృత్తిలో సరైన ఉపాది లేక, ఆర్థిక పరిస్తితులను తట్టుకోలేక నా భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా దవాఖానాకు తరలించారు. మృతుడుకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.


## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం /వనపర్తి :** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 86చెక్కులను 21,45,000 /-రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్బంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు.పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి.....

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు విన్నవించిన మిద్దెల మల్లారెడ్డి**



**జనవరి 11, శేరిలింగంపల్లి,అక్షరవేదం:** వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మిద్దెల మల్లారెడ్డి విన్నవించారు.అలాగే మదీనాగూడ కార్పొరేటర్ గా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. హరీష్ రావు మా విన్నపానికి సానుకూలంగా స్పందించారని... త్వరలో మళ్ళీ కలుద్దాం అన్నారని మిద్దెల మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తనకు బీఆర్ఎస్ పార్టీ తరపున మదీనాగూడ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు అవకాశం ఇస్తే...భారీ మెజారిటీతో గెలిచి పార్టీ ప్రతిష్ఠ పెంచడమే కాకుండా... ప్రజలకు మరింత సేవ చేస్తానని మిద్దెల మల్లారెడ్డి అన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి/ ప్రతినిధి/ సురేష్ :** వనపర్తి పట్టణం నాగవరానికి చెందిన బషీర్ వారి దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని కల్పించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలోవార్డు అధ్యక్షులు, పెద్ద ముక్కుల రవికుమార్, బి ఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ రాములు, సత్యం కేశవులు బషీర్ గారి బాల్యమిత్రులు, శరవంద, కావాలి రవి, కొత్త రామస్వామి, మండ్ల మన్యం , నారాయణ, యువకులు ,యాదగిరి, నాగరాజు, రాజేష్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు...



**అక్షర వేదం/ వనపర్తి:** మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా వనపర్తి పట్టణంలోని 7వార్డు సింగనమోనీ. వెంకటయ్య ఆధ్వర్యములో 200మంది మహిళలు,యువకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రజలు వాస్తవాలు గ్రహించి బి.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని మరోసారి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయం అని అన్నారు.

## చెంగిచెర్ల డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి;జనవరి 11,** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు చెంగిచెర్ల బీఎంఆర్ స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశం జరిగింది,మేడిపల్లి నుండి చెంగిచెర్ల మెయిన్ రోడ్ గత 5,6 సంవత్సరాల నుండి రోడు వెడలపు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి, చెంగిచెర్ల మెయిన్ రోడ్ అస్తవ్యస్తం కావడంతో ప్రజలు,కాలనీ వాసులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రాణాలు కోల్పోతున్నారు, గతలో బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడమ లేదు, అని తెలిపారు చెంగిచెర్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి పద్మ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి , చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ , బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు తెల్లారి రవి , ప్రధాన కార్యదర్శి సిలివేరు శంకర్ , తుప్పత్ ఆనంద్ , కాంత రెడ్డి , కిషోర్ , చంద్రశేఖర్ , రాజు, సంధ్యా రెడ్డి , మధుసూదన్ , కలకొండ సత్యం , నవీన్ , ఐలయ్య , మరియు చెంగిచెర్ల నాయకులు, కమిటీ సభ్యులు,కార్యకర్తలు బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘా ఆయుర్వేద అవగాహన సదస్సు



**అక్షరవేదం/మంథని,జనవరి 11:** మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో ఆదివారం రోజున డాక్టర్ చెన్న గోపి వారి సారధ్యంలో ఆయుర్వేదంపై ప్రజలకు అవగాహన కల్పించారు .అనారోగ్య సమస్యలకి కారణాలు రసాయన పదార్థాలతో కూడిన వస్తువులు వాడటం వలన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని సైడ్ ఎఫెక్ట్స్ చిన్నపిల్లలో హార్మోనల్ ప్రభావితమైన సమస్యలు,పెద్దవారిలో షుగర్,బీపీ ,కీళ్ళనొప్పులు,రక్త హీనత లాంటి ప్రమాదకర వ్యాధులు సోకుతున్నాయని ఐఎమ్ సి వారు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెల్లోజు శ్రీనివాస్,రాజు,రాజేందర్,స్వామి తదితరులుపాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు ప్రభుత్వం కృషి....
# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**-అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**-96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా**

**-800 మెగా వాట్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం**

**-5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు**

**-పేదలకు అండగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు బలోపేతం చేయాలి**

**-రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**





**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి11**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలి అన్నారు.ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో పర్యటించి నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్ శాఖ ద్వారా చేపట్టనున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాంతానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయించుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.

గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకుడిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22వేల 500 కోట్లతో 4 లక్షల 50వేల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.

29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు.స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని



డిప్యూటీ సీఎం విమర్శించారు. సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటిరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో మరో తహసిల్దార్ ను నియమించే దిశగా క్యాబినెట్ లో అవసరమైన నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. మొండి గోడలుగా ఉన్న 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రామగుండం నగరంలో నేడు పంపిణీ చేస్తున్నామని, మరో 300 ఇండ్లకు లబ్ధిదారులను ఫైనల్ చేస్తే వారికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించే కార్యక్రమం చేపడతామని అన్నారు.1717 లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి పరివాహక ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఇంటి స్థలాలు క్రమబద్ధికరించేందుకు గతంలో వైయస్సార్ జారీ చేసిన 76జీవో ఉత్తర్వులను నేడు మరోసారి అమలు చేసి అర్హులైన కార్మికులకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు, యువకులు, కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.

నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు 600 కోట్ల రూపాయల



విలువైన అభివృద్ధి పనులకు నాంధి పలికామని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు నేడు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ ద్వారా ప్రతి లభిదారుడుకు నెలకు 6 కిలోల సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జెన్కో లేదా ఎన్.టి.పి.సి ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైయస్సార్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైఎస్సార్ హయాం నుంచి సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైందని అన్నారు. రాష్ట్రానికి అతి పెద్ద సంపద సింగరేణి సంస్థ, అర్హులైన సింగరేణి కార్మికులకు ఇంటి స్థలాలు అందించాలని రెవెన్యూ శాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు సొంతిల్లు నిర్మిస్తామని గతంలో కేసీఆర్ మోసం చేశారని, మన ప్రజా ప్రభుత్వం చిత్ర స్థాయిలో పనిచేసే ప్రతి అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇండ్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో చిన్న చూపు ఉన్న ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అసెంబ్లీలో ప్రశ్నించినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు రామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేస్తామని, అవసరమైన మరిన్ని నిధులు ముఖ్యమంత్రి ఎస్. డి ఎఫ్ నుంచి మంజూరు చేసుకునేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాల చేస్తూనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించిందని అన్నారు. రామగుండం నగర సర్వతో ముఖాభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు నుంచి కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఎమ్మెల్యే కు సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.మేడిపల్లి గ్రామంలో



దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు పట్టాలు పంపిణీ చేసిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 2 నెలల లోపు గృహప్రవేశం చేసే విధంగా అవసరమైన డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. రామగుండం నగర వ్యాప్తంగా 494 మంది నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఇళ్ల పట్టాల పంపిణీ మాత్రమే కాకుండా రామగుండం నగర అభివృద్ధి కోసం 169 కోట్ల పైగా నిధులతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 562 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారుఅబశ్రీశ్రీ. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్దతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో వైఎస్ఆర్ 18వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని, వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ ఎన్నిక

**- శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి; బోడుప్పల్,జనవరి 11,**
ఆదివారం రోజున బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దయ్యాల మహేష్ ను దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను, ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దయ్యాల మహేష్, మాట్లాడుతూ.. నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను గెలిపించిన ప్రజలకు ప్రాతినిధ్యం కాలనివాసుతో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారులకు పెద్దల దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ యాదవ్, మాట్లాడుతూ.. ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మాజీ అధ్యక్షులు దుంపెల్లి భగవంతులు, ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ద కృష్ణ , బండ బీరయ్య, జోగు మల్లయ్య ,సిద్ధి లింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, స్థానిక శశి కూమార్ ,నకిర్త సోమయ్య, దేవరాజు, అంజయ్య, నత్తి నరసింహ, శ్రీశైలం , బడికే రవి, జోగు భాస్కర్ , మహంకాళి, వాసుర్ యాదగిరి, యాకన్న , బీరప్ప, తుప్పత్తి ఐలయ్య , చిద్రకుమార్, కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోడుప్పల్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**
**బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు.**
**మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి; బోడుప్పల్,జనవరి 11,**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బోడుప్పల్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రాములు గారి ఆహ్వానం మేరకు నూతన సంవత్సరం క్యాలెండర్ -2026 ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు చీరాల నర్సింహా, దానగళ్ల యాదగిరి, ఫెడరేషన్ అధ్యక్షులు లింకన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్, ఫెడరేషన్ సభ్యులు బోడుప్పల్ లోని అన్ని కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**అక్షర వేదం, మంచిర్యాల జనవరి 11**
మంచిర్యాల జిల్లా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి భాగ్యవతి విశిష్ట అతిథులుగా, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి హబీబ్ హుస్సేన్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి పుప్పాల హనుమంత రావు, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి నాగేశ్వరరావు, కోశాధికారి సైశీడ్ల మొండయ్య, అసోసియేట్ అధ్యక్షులు భూముల రామ్మోహన్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ విచ్చేయగ సంక్రాంతి పర్వదినము పురస్కరించుకొని టీఎన్జీవో కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టీఎన్జీవో కాలనీలో




ఎటువంటి పండుగలు వచ్చిన మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గులు వేసి ముందస్తు సంబరాలు విజయవంతం చేయడంలో టిఎన్జీవో కాలనీ మహిళల కృషి గొప్పదని కొనియాడారు. అదేవిధంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ప్రోగ్రాం కు టీఎన్జీవో కాలనీ మహిళలు, సభ్యుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ టీఎన్జీవో కాలనీలో ప్రతి పండుగను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తున్నారని మరియు మహిళలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కేజియా రాణి, తిరుపతి , రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, టిఎన్జీవో కాలనీ లోని మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.. సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మెమొంటో తో పాటు ప్రథమ స్థానం వారికి మూడు వేలు, ద్వితీయ స్థానం వారికి రెండు వేలు,తృతీయ స్థానం వారికి వెయ్యి రూపాయలు అదేవిధంగా పిల్లలకు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాల అధికారి హనుమంతరావు సతీమణి జ్యోతి మేడం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.. మరి అదే విధంగా సంక్రాంతి ముగ్గుల పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైజులు బహుమతి ప్రధానం చేయడం జరిగింది..

# మంచిర్యాల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం,వృద్ధులకు కంటి శస్త్రచికిత్సలు

**అక్షర వేదం, మంచిర్యాల, జనవరి 11**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో "పోలీసులు మీకోసం" ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేష్ నేతృత్వంలో గత నెల నీల్వాయి మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం (ఫ్రీ ఐ మెడికల్ క్యాంపు) నిర్వహించటం జరిగింది.ఈ శిబిరాన్ని చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ శ్జగదీశ్వర్ రెడ్డి సమన్వయంతో నిర్వహించగా, మంచిర్యాల కంటి శస్త్ర వైద్యుల బృందం ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించబడ్డాయి. ఈ శిబిరంలో సుమారు 200




మంది వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల పరీక్షల్లో 64 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించగా, చెన్నూర్ రూరల్ సీఐ,నీల్వాయి ఎస్ఐలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటి వరకు మండలంలోని 40 మందికి మంచిర్యాల పట్టణంలోని పవన్ ఆప్టికల్స్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించటం జరిగింది. మిగిలిన వారికి కూడా త్వరలో కంటి శస్త్రచికిత్సలు కొనసాగనున్నట్లు తెలిపారు.అలాగే, గత నెలలో నిర్వహించిన "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని పేద, వృద్ధుల సహాయార్థం సుమారు 100 మందికి దుప్పట్లను మంచిర్యాల డీసీపీ, జైపూర్ ఏసీపీ చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ జగదీశ్ మాట్లాడుతూ...పోలీసులు కేవలం లా అండ్ ఆర్డర్ పరిరక్షణకే పరిమితం కాకుండా, సమాజ సేవలో కూడా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తామని, ఇకపై కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా తమవంతు సహాయక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల లో మార్పుకు నినాదం గా నూతన యువ నాయకులు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**అక్షర వేదం /వనపర్తి :**
వనపర్తి నియోజకవర్గ దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నూతన యువ నాయకులు వనపర్తి మున్సిపాలిటీ లో మార్పును కోరుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ వార్డు లలో ప్రధాన నాయకులు ఎవ్వరు అనే దానిపై ప్రజలు ఏకాభిప్రాయం తో ఉన్నట్లు తెలుపుతూ ఈసారి పాత వారికి విశ్రాంతి నూతన నాయకత్వానికి వనపర్తి ప్రజలు పట్టం కట్ట బోతున్నారని తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే యువ నూతన నాయకత్వానికి అవినీతి రహిత పాలన లక్ష్యంగా మహిళలు, యువత పెద్దఎత్తున్న మార్పును కోరుతున్నారని విశ్వసించారు.ప్రతి వార్డుకు సమ న్యాయం జరిగే విధశీ గా ముందుకు.ప్రజల ఓటు తోనే పట్టణ అభివృద్ధి సాధ్యం.ఇప్పటికే షాడో నాయకుల తీరు తో మున్సిపాలిటీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.మాటల పాలన వద్దు పనుల పాలన కావాలని ప్రజలు ఆశిస్తున్నారు.కొందరు జోష్యం చెప్పిన ఫలితం తారుమారు అవ్వడం లో మార్పు లేదు.పార దర్శక ఎన్నికలకు అధికారులు సహకరించాలి

## కూచిరాజు పల్లి గ్రామంలో సోమవారం రోజున మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



**అక్షర వేదం/మంథని,జనవరి 11:**
మంథని మున్సిపాలిటీ పరిధి అయిదవ వార్డు కూచిరాజుపల్లిలో సోమవారం రోజున ఉదయం 9 గంటలకు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 4 కోట్ల 50 లక్షలతో నిర్మించబోతున్న ఆర్అండ్ బి అతిథి గృహానికి శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 9:20 గంటలకు ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 60 లక్షలతో నిర్మించబోతున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేయనున్నారు.9:30 గంటలకు ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 10 లక్షలతో నిర్మించబోతున్న అధునాతన బస్సెల్టర్ నిర్మాణం.9:40 నిమిషాలకు ఆర్అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి వద్ద 30 లక్షలతో నిర్మించబోతున్న ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.మా గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుండి నిధులను వెచ్చించి ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు కూచిరాజుపల్లి గ్రామ ప్రజలందరు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## కాటారం నుండి పెగడపల్లి వరకు నాణ్యతతో కూడిన రోడ్లు వేయండి

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్**



**అక్షర వేదం/మహాముత్తారం, జనవరి11:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం నుండి మహాముత్తారం మండలం పెగడపల్లి వరకు మేడారం జాతర దృష్ట్యా రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్ మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ నాణ్యతలేని రోడ్డు వేయడం వలన వేసిన పది రోజులకే రోడ్లు పగుళ్లు తేలడం రోడ్డు కుంగిన కాడ డెత్ రోడ్ వేసుకోవడం వల్ల మళ్లీ పగులు తేలడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. అట్లాగే ఇప్పటికే ప్యాచ్ వర్క్ చేపట్టిన నాణ్యతలేని రోడ్డు వెయ్యడం వలన పగుళ్లు తేలుతున్నాయన్నారు. పగుళ్లు కనబడకుండా రాళ్లు ఉసిక కలిపి రోడ్డు పగిలిన కాడ కనబడకుండా పోయడం జరుగుతుందని కానీ అది కచ్చితంగా నాణ్యత లేనట్లుగా కనబడుతుందని అన్నారు. అధికారులు రోడ్డు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు రోడ్లను పరిశీలించటం లేదని అన్నారు. మళ్లీ రోడ్డు పునర్నిర్మానం చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.